LV Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## ఉత్తమ పోర్చుగీస్ కాన్సర్ సంస్థతో భాగస్వామ్యంలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

### *కంటి కాన్సర్ సంరక్షణకై షాంపాలిమౌడ్ ఫౌండేషన్ తో ఒప్పందం*

హైదరాబాద్, ఫిబ్రవరి 7, 2019: కంటి కాన్సర్ చికిత్స పురోగతికై **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)** మరియు **పోర్చుగల్ లిస్బాన్లోని ఆంటోనియో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ల** మధ్య ఒక పరస్పర ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సహకారం లక్ష్యం నూతన మరియు మార్గదర్శక కంటి కాన్సర్ చికిత్సా పరిష్కారాలను కనుగొనడం, మరియు జన్యు, పరమాణు మరియు కణసంబంధిత విశ్లేషణకుకూడా అనుమతించడం. షాంపాలిమౌడ్ సెంటర్ ఫర్ ది అన్నోన్స్ (సిసియు) కాన్సర్ కార్యక్రమం ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైనది.

అధికారిక ఒప్పందంపై **ఎల్విపిఇఐ స్థాపక అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎస్ రావు** మరియు **ఆంటోనియో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు డా లియోనార్ బెలేజా** సంతకాలు చేసారు. కార్యక్రమంలో షాంపాలిమౌడ్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు **శ్రీ జువా బొతెల్హో** మరియు క్లినికల్ డైరెక్టర్ **ప్రొఫెసర్ ఆంటోనియో పరైరా**, మరియు ఎల్విపిఇఐ డైరెక్టర్ ఆఫ్ రిసెర్చ్ **డా ఎస్ శివాజీ** కూడా పాల్గొన్నారు.

ప్రత్యేకమైన కంటి కాన్సర్ చికిత్స ఎల్విపిఇఐ అందిస్తున్న కంటి సంరక్షణా సేవలో అత్యంత అధునాతన వైద్య ఉపప్రత్యేకత. సంస్థకు చెందిన “ఆపరేషన్ ఐసైట్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఐ కాన్సర్” అన్నిరకాల ఐ కాన్సర్లకు అత్యాధునిక సంరక్షణను అందించే ఒక అంకితభావం మరియు అనుభవమున్న బృందం నేతృత్వంలో ఉన్నది.

ఈ కార్యక్రమం లక్ష్యం కాన్సరును అర్ధంచేసుకోవడం మరియు నివారించడం. పిల్లలలో కంటి కాన్సర్ (రెటినోబ్లాస్టోమా) అత్యంత సాధారణం అవడంచేత ఇది ముఖ్యంగా భారతదేశానికి ఆవశ్యకమైనది. ఈ సహకారం కంటి కాన్సరుకు నూతన పరిజ్ఞానాన్ని మరియు చికిత్సా విధానాలను తీసుకువస్తుందని విశ్వసిస్తున్నాము.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) 1987 సంవత్సరం హైదరాబాద్ లో ఒక లాభాపేక్ష లేని, ప్రభుత్వేతర, సామాజిక దృక్పథమున్న సమగ్ర నేత్ర సంరక్షణా సంస్థగా స్థాపించబడింది. ఎల్విపిఇఐ రెండు ట్రస్టుల ద్వారా నిర్వహించబడుతున్నది – ది హైదరాబాద్ ఐ ఇన్స్టిట్యూట్ మరియు ది హైదరాబాద్ ఐ రిసెర్చ్ ఫౌండేషన్. సంస్థ అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రం మరియు విజన్ 2020: ది రైట్ టు సైట్ కార్యక్రమానికి ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐకి పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. మరిన్ని వివరాలకు, www.lvpei.org చూడండి.

ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థ పిరమిడ్ నమూనాలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలను ఆవరిస్తూ ప్రస్తుతం హైదరాబాద్లో ఒక అత్యుత్తమ శ్రేణి కేంద్రం; భువనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడలలో 3 తృతీయశ్రేణి కేంద్రాలు; 19 ద్వితీయశ్రేణి కేంద్రాలు; మరియు 178 దృష్టి కేంద్రాలున్నాయి.

**మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి:**

డా శ్రీదేవి యడవల్లి
హెడ్ – కమ్యూనికేషన్స్ అండ్ కార్పోరేట్ రిలేషన్స్,
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ, హైదరాబాద్
ఫోన్: +91 040 23547254, +91 040 30612444; Mobile: +91 9849171895
ఈమెయిల్:: ysreedevi@lvpei.org